# డా॥ వై.యస్.ఆర్.ఉద్యాన విశ్వవిద్యాలయం

## వెంకటరామన్నగూడెం-534 101, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్

# రక్షిత సాగు పద్ధతిలో ఉద్యాన పంటల సాగు

## (సర్టిఫికెట్ కోర్సు)



డా॥ టి.జానకిరామ్
ఉపకులపతి
డా॥ వై.యస్.ఆర్. ఉద్యాన విశ్వవిద్యాలయం



డా॥ యల్. నారంనాయుడు
డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్
డా॥ వై.యస్.ఆర్. ఉద్యాన విశ్వవిద్యాలయం



డా॥ ఇ. కరుణశ్రీ
విస్తరణ సంచాలకులు
డా॥ వై.యస్.ఆర్. ఉద్యాన విశ్వవిద్యాలయం

### కోర్స్ డైరెక్టర్స్



డా॥ పి.అశోక్
సీనియర్ శాస్త్రవేత్త మరియు అధిపతి
ఉద్యాన పరిశోధనా స్థానం, వెంకటరామన్నగూడెం



డా॥ యమ్.రవీంద్రబాబు
సీనియర్ శాస్త్రవేత్త
ఉద్యాన పరిశోధనా స్థానం, వెంకటరామన్నగూడెం

ఏ పంటలకు వాడవచ్చు?

# డా॥ వై.యస్.ఆర్. ఉద్యాన విశ్వవిద్యాలయం

## విశిష్ట రక్షిత సాగు పరిశోధన మరియు శిక్షణ కేంద్రం

## వెంకటరామన్నగూడెం

## సర్టిఫికెట్ కోర్సులలో చేరుటకు దరఖాస్తు ఫారం

1. దరఖాస్తు చేయువారి పేరు :
2. తండ్రి / భర్త / సంరక్షకుడు పేరు :
3. చిరునామా :

పిన్ కోడ్ :

ఫోన్ నెం / సెల్ నెం / ఈ-మెయిల్ :

4. ఆధార్ నెంబరు (కాపీ జతపరచవలెను) :
5. పుట్టిన సంవత్సరం, నెల మరియు తేది :
6. లింగం : పురుషుడు ☐ స్త్రీ ☐ ఇతరులు ☐
7. మాతృభాష: :
8. జాతీయత :
9. సామాజిక వర్గం : ఎస్.సి / ఎస్.టి/బి.సి/ఒబిసి/ఇతరులు
10. విద్యార్హత వివరాలు :
11. ఉద్యోగ సమాచారం :

### స్వీయ ధృవీకరణ

ఈ దరఖాస్తు ఫారంలో పైన తెలిపిన పూర్తి వివరాలు నిజమైనవి. నన్ను నమోదు చేసుకున్న ఎడల, విశ్వవిద్యాలయ నియమ నిబంధనలకు కట్టుబడి ఉంటాను.

దరఖాస్తుదారుని సంతకం

డి.డి.నెం :----------రూ. ------------ తేది:.--------------- బ్యాంకు పేరు.--------------- (లేదా)

యు.పి.ఐ. ట్రాన్సాక్షన్ ఐ.డి. (UPI Transaction ID): --------------- రూ. ---------- తేది:.----------

**గమనిక :**

1. రిజిస్ట్రేషన్ ఫీ ( రూ.5,000/-) ను డి.డి. లేదా ఆన్‌లైన్ చెల్లింపు విధానం ద్వారా చెల్లింపవలెను.
2. చెల్లించిన రిజిస్ట్రేషన్ ఫీ తిరిగి ఇవ్వబడదు లేదా మరొకరికి బదిలీ చేయబడదు.
3. నమోదు చేయబడ్డ అభ్యర్థులు క్లాసులకు తమ సొంత ఖర్చులతో హాజరు అవ్వాలి.
4. ఆధార్ కార్డు ఫొటోకాపీ ని ధృవీకరించి దరఖాస్తుఫారంలో జతపరచాలి.

# డా॥ వై.యస్.ఆర్. ఉద్యాన విశ్వ విద్యాలయం

## ఉద్యాన విద్య విస్తృత వ్యాప్తికి సర్టిఫికెట్ (ధృవీకరణ) కోర్సు

## విశిష్ఠ రక్షిత సాగు పరిశోధన మరియు శిక్షణ కేంద్రం, వెంకటరామన్నగూడెం

మన దేశంలో ఉద్యాన పంటల విస్తీర్ణం రోజు రోజుకూ పెరుగుతూ ఎంతో ప్రాధాన్యం సంతరించుకుంటుంది. మన దక్షిణ భారతదేశం విభిన్న సాగు వాతావరణాలతో వైవిధ్యమైన పంటలతో మరియు జన్యువనరులతో అనేక రకాలైన ఉద్యాన పంటలను సంవత్సరం పొడవునా ఉత్పత్తి చేస్తుంది. ప్రస్తుతం మన స్థూల దేశీయ ఉత్పత్తిలో ఉద్యాన పంటలు 31శాతం వాటాతో, పంట విస్తీర్ణంలో 8 శాతం భారత భూభాగాన్ని ఆక్రమించింది. ఉద్యాన పంటల సాగు వలన జీవనోపాధి, రాబడి పెరగడమే కాకుండా విదేశీ ఎగుమతుల ద్వారా మన దేశానికి ఆదాయం పెరుగుటలో తోడ్పడుతుంది. మన దేశంలో ఉద్యాన రంగం ప్రస్తుత తరుణంలో అనేక ఒడిదుడుకులను ఎదుర్కొంటూ రైతులకు మరియు సంబంధిత సంస్థలకు సవాలుగా మారింది. వీటిని ధైర్యంగా ఎదుర్కొని సమర్థవంతంగా పరిష్కరించుకోవాలంటే మారుతున్న కాలానికి మరియు పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా విద్యను అందిస్తున్న విద్యాసంస్థలు మరియు విశ్వవిద్యాలయాలు తమ విద్యా ప్రణాళికలలో కొన్ని మార్పులు చేయవలసిన అవసరం ఉంది. జాతీయ విద్యాపథకం 2020 ప్రకారం కేంద్ర ప్రభుత్వం వారు విద్యావ్యవస్థలో ఎన్నో మార్పులకు శ్రీకారం చుట్టిన నేపథ్యంలో దేశవ్యాప్తంగా సర్టిఫికెట్ కోర్సులను అందించేందుకు కృషి చేస్తుంది. ఉద్యాన పంటల సాగులో సాంకేతిక పరిజ్ఞాన నైపుణ్యతను పెంచు కోవడం ఎంతో అవసరం. ఇందుకు డా॥ వై.యస్.ఆర్. ఉద్యాన విశ్వవిద్యాలయము ఉద్యాన కళాశాలలో విద్యతో పాటుగా క్షేత్రాలలో శిక్షణలు, ప్రదర్శనలు, సందర్శనలు మరియు అనేక కార్యక్రమాలు చేపట్టి ఈ లక్ష్యాన్ని చేరుకుంటున్నది. ఉద్యాన విద్యను వివిధ వర్గాలలో అనగా రైతులు, మహిళలు, యువకులు, మరెంతో మంది ఆసక్తిగల వారికి అందించే ఉద్దేశ్యంతో ధృవీకరణ కోర్సులను ప్రారంభించింది.

విద్యాలయాలలో, కళాశాలలో మరియు శిక్షణా కేంద్రాలలో ఉద్యాన విద్యను అందుకోలేకపోతున్న ఎంతో మంది రైతులు, రైతు మహిళలు, గ్రామీణ యువత, విస్తరణ అధికారులు అలాగే ఉద్యాన పంటల సాగులో నైపుణ్యత మరియు సామర్థ్యాన్ని పెంపొందించుకోవాలనుకుంటున్న వారందరికి నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఈ కోర్సు ద్వారా అందుకొనే గొప్ప అవకాశం.

- సాంకేతిక మరియు వ్యవస్థాపక నైపుణ్యాభివృద్ధితో స్వయం ఉపాధి కల్పించడం
- కళాశాలలో ఉద్యాన విద్యను అందుకోలేకపోతున్న ఎంతో మంది గ్రామీణ యువతకు, మహిళలకు మరియు రైతులకు విద్యావకాశాలు కల్పించి ఉద్యానసాగు పరిజ్ఞానాన్ని విస్తృతంగా వ్యాపింపచేయడం
- నూతన మాధ్యమాలు ఉపయోగించి ఉద్యాన సాగు పరిజ్ఞానాన్ని అందించడం
- రాష్ట్ర రైతాంగానికి ఉద్యాన పంటల సమాచారాన్ని మరియు సాంకేతికతను పెంచుకొని అభివృద్ధి చెందే అవకాశం కల్పించడం

### ప్రారంభము కానున్న సర్టిఫికెట్ కోర్సు

'రక్షిత సాగు పద్ధతిలో ఉద్యాన పంటల సాగు' అనే సర్టిఫికెట్ కోర్సు డా॥ వై.యస్.ఆర్ ఉద్యాన విశ్వ విద్యాలయంలోని విశిష్ఠ రక్షిత సాగు పరిశోధనా మరియు శిక్షణా కేంద్రంలో ప్రారంభం కానున్నది. రక్షిత సాగు పద్ధతిలో అదిక విలువ గల కూరగాయలు, పూలు, సాగుచేసుకోవడానికి కావలసిన సాంకేతిక సమాచారాన్ని ఈ శిక్షణా కార్యక్రమం ద్వారా పొందవచ్చు. ఔత్సాహిక రైతులు మరియు యువత ముందుగా రక్షిత సాగు గురించి, సాధ్యాసాధ్యాల గురించి పూర్తి అవగాహన కలిగి ఉన్నట్లయితే మంచి ఫలితాలు పొందవచ్చు. ఎక్కువ పెట్టుబడితో కూడుకున్న వ్యవహారం కాబట్టి పూర్తి అవగాహన ఏర్పరచుకోవాలి. కాబట్టి రక్షిత సాగుకు సంబంధించిన పూర్తి పరిజ్ఞానాన్ని ఈ సర్టిఫికేట్ కోర్సు ద్వారా పొందవచ్చు. రక్షిత సాగుపై ఆసక్తి కలవారు ఈ సర్టిఫికేట్ కోర్సులో తమ పేర్లు నమోదు చేసుకోవాలి. దరఖాస్తు ఫారం జతపరచి పంపించాలి.

**సర్టిఫికెట్ కోర్సు వివరాలు మరియు నిబంధనలు:**

**సర్టిఫికెట్ కోర్సు :** "రక్షిత సాగు పద్ధతిలో ఉద్యాన పంటల సాగు"

**వ్యవధి :** 2 1/2 నెలలు (03.12.2022 నుండి 28.01.2023 వరకు)

**ఫీజు :** 5,000/-

- తెలుగు వ్రాయగలిగిన మరియు చదవగలిగిన వారై యుండాలి. వయసు పరిమితి లేదు.
- ప్రతి శనివారం తరగతులకు (కాంటాక్ట్ క్లాసులు) హాజరు కావలెను. తరగతులు ఉదయం 9.30 గం॥ల నుండి సాయంత్రం 4.00 గం॥ల వరకు నిర్వహించబడును.
- పాఠ్యప్రణాళిక పుస్తకం ద్వారా కోర్సుకు కావలసిన పరిజ్ఞానాన్ని అందజేసి ఉద్యాన పరిశోధనా స్థానం, వెంకటరామన్నగూడెం ద్వారా ఆచరణాత్మకంగా శిక్షణలు నిర్వహించబడును.
- కోర్సులో ఒక బ్యాచ్ కు 15 నుండి 20 మంది సభ్యులతో కోర్సు ప్రారంభించబడును. 60% హాజరు తప్పనిసరిగా ఉండవలెను.
- దరఖాస్తు చేసిన వారి వివరాలలో ఏదైనా మార్పులు ఉన్నయెడల తప్పనిసరిగా వెంటనే తెలియపరచవలెను.
- దరఖాస్తు కొరకు విశ్వవిద్యాలయ వెబ్‌సైట్‌ను (https://drysrhu.ap.gov.in) సందర్శించి దరఖాస్తు పత్రాన్ని డౌన్‌లోడ్ చేసుకొని, పత్రాన్ని పూర్తిచేసి, Principal Investigator, Centre for Research and Development, payable at Union Bank of India, Venkataramannagudem పేరు మీద రు.5,000/- లకు DD తీసి దరఖాస్తుతో పాటు పంపవలెను లేదా ఆన్‌లైన్ చెల్లింపు విధానం ద్వారా (A/c No: <u>196910100042960</u> IFSC Code: UBIN0819697) చెల్లించి దరఖాస్తుని నింపి క్రింది చిరునామాకు **<u>30.11.2022</u>** తేదీ లోపు పంపవలెను.
- కోర్సులో భాగంగా పాఠ్యాంశాలు, ప్రయోగాలు, క్షేత్ర సందర్శనలు ఏర్పాటు చేయబడును.
- వసతి మరియు రవాణా ఖర్చులు నమోదు అయిన వారే ఏర్పాటు చేసుకోవలెను.
- ప్రతి కాంటాక్ట్ క్లాస్‌లో క్విజ్‌లు, ఎసైన్‌మెంట్‌లు నిర్వహించి కోర్సు పూర్తి అయిన తరువాత పరీక్ష నిర్వహించబడును. 50% మార్కులు పొందిన వారికి సర్టిఫికెట్ ఇవ్వబడును.

నమోదు:

- ఆసక్తి గలవారు ఉద్యాన విశ్వవిద్యాలయ వెబ్ సైట్‌ను (https://drysrhu.ap.gov.in) ను సందర్శించి దరఖాస్తు పత్రాన్ని డౌన్‌లోడ్ చేసుకొని, పూర్తివివరాలు నింపి ఫీజ్‌తో (Rs.5,000) పాటు క్రింద ఇవ్వబడిన చిరునామాకు **<u>30.11.2022</u>** లోపు పంపగలరు.


**చిరునామా**

**సీనియర్ శాస్త్రవేత్త మరియు అధిపతి**

ఉద్యాన పరిశోధనా స్థానం, డా॥ వై.యస్.ఆర్. ఉద్యాన విశ్వవిద్యాలయం

వెంకటరామన్నగూడెం - 534 101.

పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్

*మరిన్ని వివరాలకు మా విశ్వవిద్యాలయ వెబ్ సైట్ ను సందర్శించండి*

https://drysrhu.ap.gov.in

వివరములకు ఫోన్. నెం. 7382633654, 9849733741. 9494963291 ను సంప్రదించండి.

| క్రమసంఖ్య | తేది | పాఠ్యాంశము |
|---|---|---|
| 1. | 03.12.2022 | రక్షిత సాగు పరిచయం - భారతదేశం మరియు ఆంధ్రప్రదేశ్‌లో రక్షిత సాగు స్థితి - రక్షిత సాగు లాభాలు - మార్గ దర్శకాలు |
| 2. | 09.12.2022 | రక్షత సాగు నిర్మాణాలు - వివిధ రక్షిత సాగు నిర్మాణాలు - పాలీహౌస్ రకాల ఎంపిక - పాలీహౌస్ నిర్మాణంలో జాగ్రత్తలు |
| 3. | 17.12.2022 | రక్షిత సాగు పద్ధతిలో నారు పెంపకం, ప్రోట్రేలలో కూరగాయల నారు పెంపకంలో మెళకువలు |
| 4. | 24.12.2022 | రక్షిత సాగు పద్ధతిలో కూరగాయల సాగు - పాలీహౌస్‌లలో కాప్సికం మరియు టమాటో సాగు - యాజమాన్య పద్ధతులు |
| 5. | 31.12.2022 | రక్షిత సాగు పద్ధతిలో కూరగాయల సాగు - పాలీహౌస్, కీరదోస మరియు ఆకుకూరల సాగు - యాజమాన్య పద్ధతులు |
| 6. | 06.01.2023 | రక్షిత సాగు పద్ధతిలో పూల సాగు - జెర్బెరా మరియు చామంతి పంటల సాగులో మేలైన యాజమాన్యం పద్ధతులు |
| 7) | 12.01.2023 | రక్షిత సాగు పద్ధతిలో పూల సాగు - ఆర్కిడ్ మరియు గులాబి సాగులో మేలైన యాజమాన్య పద్ధతులు |
| 8) | 21.01.2023 | రక్షితసాగులో పురుగుల యాజమాన్యం - పాలీహౌస్ సాగులో ఆశించే పురుగులు - సమగ్రసస్యరక్షణ చర్యలు |
| 9) | 28.01.2023 | రక్షిత సాగులో తెగుళ్ల యాజమాన్యం - పాలీహౌస్ సాగులో ఆశించే తెగుళ్లు - సమగ్ర నివారణ పద్ధతులు |

ప్రయోగాత్మకాంశాలు:

| | | |
|---|---|---|
| 1. | 03.12.2022 | వివిధ రకాల రక్షిత నిర్మాణాల పరిచయం |
| 2. | 09.12.2022 | కోకోపీట్ మిశ్రమం తయారి, ప్రోట్రేలలో విత్తడం |
| 3. | 17.12.2022 | పాలీహౌస్‌లో బెడ్‌ల తయారీ, మల్చింగ్ మరియు నారు నాటుట |
| 4. | 24.12.2022 | కాప్సికం కత్తిరింపులు మరియు ఊతం ఇవ్వడం |
| 5. | 31.12.2022 | చామంతి పంటలో వెలుతురు నియంత్రణ |
| 6. | 06.01.2023 | టమాటాలో ట్రెల్లిసింగ్ చేయుట |
| 7. | 12.01.2023 | కీరదోసలో కత్తిరింపులు మరియు ఊతం ఇవ్వడం |
| 8. | 21.01.2023 | సమగ్ర పురుగుల యాజయాన్యం |
| 9. | 28.01.2023 | సమగ్ర తెగుళ్ల యాజమాన్యం |




**డా॥ వై.యస్.ఆర్.ఉద్యాన విశ్వవిద్యాలయం**

**వెంకటరామన్నగూడెం-534 101,**

**పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్**